

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

3లో





# మెదక్
## సిద్దిపేట సంగారెడ్డి

గురువారం 15-1-2026 | పేజీలు : 10


## కాలాల మార్పుకు నూతనత్వానికి

# సంకేతం సంక్రాంతి





హేమంతా ని దాటి శిశుర రు తువుకు సంకేతం,,

మంచు చలి వల్ల కలిగే రోగాల నుండి విముక్తి కోసం పిండి వంటలు

స్తబ్దత సోమరితనాన్ని తొలగించే వంటకాల పండుగ

దినకరుడు మకరంలోకి సంక్రమణ చెందడమే సంక్రాంతి

ధాన్య లక్ష్మీ సంక్రాంతి లక్ష్మిగా రైతుల ఇళ్లలో ఆగమనం

2లో



2లో

### కేసీఆర్ హయాంలో నే
## అన్ని రంగాల్లో అభివృద్ధి





## యువతే భవిష్యత్ కు పునాది
## రాజకీయంలోకి రావాలి
## ఉదాహరణ సర్పంచ్ రవితేజ రెడ్డి
## విజేతలకు బహుమతుల పంపిణీలో
## ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి

క్రీడలతో శారీరక దారుఢ్యం... స్నేహభావం.... ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని సేవా కార్యక్రమాలతో రాజకీయ భవిష్యత్తు ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామంలో పైతర ప్రీమియర్ లీగ్ 3 క్రికెట్ పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.





## మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు... గ్రామ సర్పంచ్ రాము యాదవ్

మనోహరాబాద్, జనవరి 14 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా బుధవారం మహిళలకు గ్రామ సర్పంచ్ రాము యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో భాగంగా గ్రామ మహిళలు పాల్గొని పోటాపోటీగా చుక్కల ముగ్గులు వేసి మహిళలు సత్తా చాటుకున్నారు. గ్రామానికి అవసరమయ్యే విధంగా గ్రామ ప్రజలతో మమేకమై ఉంటానని గ్రామ సర్పంచ్ రాము యాదవ్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతిగా ఎల్మ నాగరాణి, మిక్సీ కైవసం చేసుకుంది రెండో బహుమతి విద్యార్థిని సంజన, కుక్కర్ కైవసం చేసుకున్నది. మూడవ బహుమతి వార్డు సభ్యురాలు రాధిక, కుక్కర్ కైవసం చేసుకుంది, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ గ్రామ సర్పంచ్ రాము యాదవ్, ఉప సర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, లు తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం పంచాయతీ సిబ్బందికి సంక్రాంతి సందర్భంగా వంట సరుకులు అందజేశారు. గ్రామ సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని ఈ పండుగ సందర్భంగా తెలుపుతున్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అండ



నారాయణఖేడ్, జనవరి 14 (ప్రజా జ్యోతి)నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మొహమ్మద్ షాకిర్ విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటనలో, ఆయన కుటుంబానికి ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ, తండ్రి మరణానంతరం తల్లిని చూసుకుంటూ జీవనం సాగిస్తున్న మొహమ్మద్ షాకిర్ విద్యుత్ ఘాతంతో మృతి చెందడం వల్ల కుటుంబం పూర్తిగా ఆధారాన్ని కోల్పోయిందన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన ఈ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి ముస్లిం యాక్షన్ కమిటీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేషి, ఉపాధ్యక్షులు సయ్యద్ యునూస్, ప్రధాన కార్యదర్శి వహీద్ తహేర్, సహ కార్యదర్శి అబ్దుల్ సుబూర్‌తో పాటు సభ్యులు యూసుఫ్ ఖురేషి, సయ్యద్ నుమాన్, అజీమ్, గౌస్ చిస్తీ, షరీఫ్ ఖురేషి, మజర్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలాల మార్పుకు నూతనత్వానికి సంకేతం సంక్రాంతి



రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 13,,,, భారతీయ సనాతనములో కాలాల్లో మార్పులు జరిగి మానవులకు జీవులకు కలిగి కాల రుగ్మతలకు చికిత్స కోసం సామూహిక నివారణ కలిగించడానికి రుషులు మన పండుగలను ఆయుర్వేద వైద్యంతో ముడిపెట్టి నిర్మించారు దీపావళి పండుగను మనం గ్రహిస్తే కార్తీక మాసంలో అత్యధిక చలితో పకృతి విపరీతంగా మారిపోతుంది చుట్టు పక్కల ప్రాంతాల్లో వాతావరణం అత్యధిక కాలుష్యంగా ఉంటుంది వాస్తవంగా మానవునిలో జీవులలో జీవ వ్యవస్థ ఇబ్బందులతో కొనసాగుతున్న సమయం ని దీపావళి పండుగ రోజు మనకు జీర్ణాశయంలో వేడి కొరకు గోధుమ పిండితో చేసిన నూడుల్స్ ను వేకువ జామునే తినిపించడం అంతేకాకుండా హారతి కర్పూరం ప్రతి ఇంట్లో ఈసారి వెలిగించడం వల్ల కర్పూరంలోని అత్యధిక ఆక్సిజన్ అన్ని ప్రాంత లలో వ్యాపించి జీవులకు ప్రాణవాయువును అందిస్తున్నది ఇలా కాలాల విపరీత మార్పులకు విపరీతాలకు అడ్డుకుంటున్నది ఇలా ప్రతి కాలానికి ప్రతి ఋతువుకు వాతావరణ మానవులతో పాటు సకల జీవులకు సమతుల్యం కలిగించే పండుగలు మన తెలుగువారివి సంక్రాంతి పండుగ తెలుగువారికి సాంప్రదాయ మరియు ధాన్యలక్ష్మి సంక్రాంతి లక్ష్మిగా ఆనందాన్ని ఇచ్చే పండుగ. హే మంతంలో గాలి స్తబ్దత ఉండి మంచు చలితో జీవుల మనుషులు అస్తవ్యస్తంగా గడుస్తాయి సూర్య భగవానుడు అండాకారంలో నాలుగు ముఖ్య కాల గమనాల్లో వివరిస్తాడు వర్షాకాలం నుండి చలికాలం వరకు వాతావరణ స్థితులు జీవమునుగడకు అడ్డంకిగా రోగాలకు అడ్డాగా మారుతాయి ఈ కాల పరిస్థితులను అవగాహన చేసుకున్న ఋషి శాస్త్రవేత్తలు ఆయా కాలాలలో సామూహిక వాతావరణ పరిరక్షణ కొరకు పండుగలు అనే ఆయుర్వేదిక పద్ధతులను ఆహార పదార్థాలను ఏర్పర్చి సామూహిక ఆరోగ్య సూత్రంను అందించారు కాల కాలుష్యాలనుండి సంక్రాంతి ఒక పెను మార్పును అందిస్తున్నది వేసవి కాలం తర్వాత వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వలు వర్షాల ఆగమనంతో ప్రజలకు వైరల్ బాక్టీరియా అనేక సీజనల్ వ్యాధుల నుండి సామూహికంగా ఎదుర్కొని పదార్థాలను పిండి వంటలను చేసుకుని కాలాన్ని గుణంగా ఆహారం ద్వారా ఆయుర్వేద వైద్యం అందిస్తున్నది దక్షిణాయనం నుండి ఉత్తరాయణం వరకు సూర్యుడు తన గమనాన్ని మకర రాశిలో ప్రవేశిస్తాడు ఇది అత్యంత శక్తివంతమైన పుణ్యకాలం మకర సంక్రాంతి రోజున నదులలో స్నానాలు చేయడం ప్రతిఇంటి ముందు ఆవు పేడతో గరిక రే గు పళ్ళు జీడి పళ్ళు నవధాన్యాలు కుప్పలుగా పెడతారు పసుపు కుంకుమ నూకల పిండితో ముగ్గులు వేయడం సూక్ష్మ క్రిములు వైరస్ బ్యాక్టీరియా మన పరిసరాల నుండి అంతమవుతుంది సూర్యుడు దిశ మారడంతో గాలిపటాలతో ఆకాశంలో విహరిస్తారు అత్యంత చలి మంచుహే మంతంలో కురుస్తుండడంతో జీవులకు ప్రజలకు శ్వాస ఇబ్బందులు వేడి లోపించడం అందుకే ప్రతి ఇంట నూనెలతో భోగి మంటలతో పోయిలు వెలిగించి రాత్రి పిండి వంటలు సామూహికంగా చేయడం కూడా ప్రజలందరికీ ఒక ప్రత్యామ్నాయ ఆరోగ్య సూత్రం జనవరి కి ముందే నవంబర్ డిసెంబర్ చివరి చివరి దశలో ప్రతి రైతు ఇంటికి ధాన్యం చేరుకోవడం రైతులంతా ఆనందంగా ఉండటం సంక్రాంతి కూడా సంబరాల పండుగగా జరుపుకుంటారు రైతుల ఇండ్లలోకి ధాన్య లక్ష్మి సంక్రాంతి లక్ష్మిగా అడుగుపెట్టడంతో సంక్రాంతి పండుగ ధాన్య ధన రాశుల పండుగగా ఆనందిస్తారు.

## కేసీఆర్ హయాంలో నే అన్ని రంగాల్లో అభివృద్ధి

కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 14: ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువకుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రికెట్ కిట్లు, వాలీబాల్ వంటి క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్రీడలతో యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారన్నారు. యువకులు రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మంచి సేవా కార్యక్రమాలు చేస్తారన్నారు. ఇందుకు ఉదాహరణ పైతర సర్పంచ్ రవితేజ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి పైతర సర్పంచ్, కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి స్పాన్సర్ గా యువకులందరినీ గత మూడు సంవత్సరాలుగా క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించడం పట్ల ఆయనను ఎమ్మెల్యే అభినందించారు. విన్నర్స్ టీం కుమ్మరి నరేష్ 20 వేల రూపాయల నగదు, రన్నర్స్ టీమ్ మామిడి ప్రశాంత్ గౌడ్ కు పదివేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. అలాగే స్పాన్సర్లు సమరసింహారెడ్డి, ఎల్లేశం, కూసంగి ప్రభాకర్, పుట్టి శివలను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌర్శంకర్ గుప్తా, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, మోత్కు నిర్మల మల్లేశం, అరిగే స్వర్ణలత విజయకుమార్, కొరబోయిన లక్ష్మీ పెంటయ్య, పుర్ర కాంతమ్మ ప్రభాకర్, ఉపసర్పంచ్లు సుధాకర్, చిట్కుల సురేష్, ఆరే రవీందర్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు చంద్రశేఖర్ రెడ్డి, ఆదం ఎల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు లింగంపల్లి మల్లేశం, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్, బాబు, వెంకట్ రెడ్డి, సోమ నర్సింలు, గౌరీ శంకర్, పోల నవీన్, కాంతారావు, సత్యం గౌడ్, ముట్రాజ్ పల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే. డాక్టర్. పి. సంజీవరెడ్డి

కల్హేర్. 14.జనవరి. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్. మండలం లోనికృష్ణాపూర్ గ్రామానికి చెందిన కోటగిరి జనభాయి వై/ఆఫ్ బా లయ్య అనే లబ్ధిదారుని కీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు ఐనటువంటి 60.000 రూపాయల చెక్కును అందజేసిన. నారాయణఖేడ్ శాసనసభ్యుడు పట్లోళ్ల సంజీవరెడ్డి. అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని. బలహీన బడుగు వర్గాలకు ఆర్థికంగా. కోలుకోని విధంగా ఉన్నవారికి ఇది ఒక్క తోడు వంటిదని ప్రతి ఒక్కరికి వర్గ భేదము. లేకుండా పార్టీలకు అతీతంగా అందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్ తో పాటు కల్హేర్ మండల సీనియర్ నాయకులు మల్లదొడ్డి తుకారం సీనియర్ నాయకుడు., పండరి, సంతోష్, సాయిలు, రాజు, వెంకయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు

## కొత్తపేటలో సంక్రాంతి క్రీడా ఉత్సవాలు
### మాజీ వైస్ ఎంపీపీ రేవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 14: మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ రేవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రీడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించ బడుతున్నాయి. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా జనవరి 14,15 తేదీలలో రెండు రోజుల పాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యువత క్రీడల్లో మరింత ఉత్సాహంగా పాల్గొనేలా మాజీ వైస్ ఎంపీపీ రేవ రమాకాంత్ రెడ్డి తన సొంత నిధుల నుంచి క్రికెట్ కిట్స్ మరియు వాలీబాల్ కిట్స్‌ను అందజేశారు. గ్రామంలో క్రీడా సంస్కృతి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడా ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నింగారబోయిన రాములు,ఉప సర్పంచ్ సారా చంద్రశేఖర్ గౌడ్,భరత్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామీణ యువతకు క్రీడల ద్వారా ఆరోగ్యం,క్రమశిక్షణ పెరుగుతాయని,ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.క్రీడా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు అందరూ కలిసి సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# సర్పంచ్ నిర్ణయం భేష్

**ఐదేళ్లు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి .. గత పాలకుల నిర్లక్ష్యం తోనే త్రాగునీరు అందలేదు.. బస్తీ దావఖానాకు సుస్తి.. గ్రామ అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తా ..**

**ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**





కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 14: గత పాలకుల నిర్లక్ష్యం తోనే త్రాగునీరు అందలేదు అలాగే బస్తీ దావఖానా సేవలు అందకుండా చేసినా గ్రామానికి మంచి నీరు అందించాలనే, సర్పంచ్ ఆలోచన మంచి నిర్ణయం భేష్ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి, మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ స్పష్టం చేశారు.కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నెల్లి రాజు సంగమేశ్వర్ తన సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. బుధవారం ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఐదేళ్ల పాటు వెన్నంటే ఉండి సమస్యలను పరిష్కరించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సర్పంచ్ రాజు సంఘమేశ్వర్ కు సూచించారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ పట్ల పేరు రావాలంటే ప్రజలకు మంచిపనులు చేయాలని సూచించారు. నూతన పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.అనంతరం సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి, బస్తీ దవాఖాన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కొల్చారం, చిన్నా ఘన పూర్ దేవన్న గారి శేఖర్, చందాపురం మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు మంగమ్మ, బాలమణి, సాయిలు, సునీత, రాందాస్,స్వరూప, నాయకులు జంగిటి పోచయ్య, విట్టల్ రెడ్డి, నాగేందర్,మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,ముత్యంగారి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**చైనా మాంజా వల్ల ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం. పతంగుల షాపుల తనిఖీ చేసిన ఎస్.ఐ సోమేశ్వరి.**




కొండపూర్ ప్రజా జ్యోతి ప్రాణాంతకంగా మారుతున్న చైనా మాంజా వినియోగం, విక్రయాలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం విధించిందని కొండపూర్ ఎస్సై సోమేశ్వరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.అదే విధంగా అక్రమంగా చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు తప్పవని ఆమె హెచ్చరించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పతంగులు ఎగరవేత పెరిగిన నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా కొండపూర్ మండల వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాలు, మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న పతంగుల షాపులను పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. చైనా మాంజా వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం దీనిపై నిషేధం విధించిందని ఆమె వివరించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చైనా మాంజా విక్రయాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, దుకాణాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల నుంచి బయలుదేరి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తమ ఇళ్లకు సరైన విధంగా తాళాలు వేసి వెళ్లాలని ఎస్సై సూచించారు. ఇంటిని ఖాళీగా వదిలి వెళ్లే వారు ముందుగా కొండపూర్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, అలా చేస్తే పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేసి భద్రత కల్పిస్తామని తెలిపారు.ప్రజల భద్రతే ప్రధానలక్ష్యంగా పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారని, ఎలాంటి అక్రమాలు లేదా అనుమానాస్పద విషయాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సోమేశ్వరి కోరారు.



## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందున కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి, సిబ్బందికి సన్మానం.

### సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్.సామ్రాట్ గోవర్ధన్

కొండాపూర్ ప్రజా జ్యోతి పంచాయతీ ఎన్నికల సమరం మొదలైన నుండి తన మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలింగ్ బూత్లను పరిశీలించినందున ఎస్సై సోమేశ్వరి తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందిని బుధవారం సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్.సామ్రాట్ గోవర్ధన్ శాలువాళ్ళతో సన్మానించారు.మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించిన్నదున ప్రతి గ్రామాన్ని ఎన్నికలలో ఎలాంటి సమస్యలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించిన కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి అలాగే సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బందిని సమయాని కేటాయించి ఎట్లాంటి సమస్యలు జరగకుండా ఎక్కడ సమస్యలు జరిగిన తానే స్వయంగా సిబ్బందితో పోలింగ్ బూత్ కి వెళ్లి సమస్యలను పరిష్కరించి నందున సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరి ంగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ ఎస్సై సోమేశ్వరి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్మోహన్,హెడ్ కానిస్టేబుల్ ఆర్.బసవరాజ్, కానిస్టేబుల్ ముస్తఫా, జగన్నాథ్, శ్రీకాంత్, పాండు,సభ పాల్గొన్నారు.

## విద్యార్థిని పూజ మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ జనవరి 14 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా ఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన ఐటిఐ విద్యార్థిని పూజ నిన్న సంగారెడ్డి సమీపంలో జరిగిన ఆర్ టి సి బస్సు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పి అండగుంటానని భరోసాని ఇచ్చారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్ టీసీ సమస్త వారికి నష్ట పరిహారం చెల్లించి మరియు ప్రభుత్వం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని కోరారు. వారి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఆర్టీసీ యజమాన్యంతో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఫోన్ లో మాట్లాడారు.వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య,భూమయ్య, వెంకటరమణ, భూషణం, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్రూతలూగించిన జూనియర్ కబడ్డీ





**-కబడ్డీ విజేతలుగా పల్టాన్స్ మహేష్ అండ్ టీం**

**-రన్నర్స్ గా నిలిచిన టైటాన్స్ నరహరి అండ్ టీం**

**అందోలు, జనవరి14, (ప్రజాజ్యోతి):** కేపీఎల్ సీజన్-3 లో కొత్తగా ప్రవేశపెట్టిన జూనియర్ కబడ్డీ ఆట ఆద్యాంతం ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. సీజన్-3 లో భాగంగా జరిగిన జూనియర్ కబడ్డీ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. జూనియర్ కబడ్డీ ఆటకు ప్రేక్షకుల నుంచి అంచనాలకు మించి విశేష స్పందన రావడంతో 'కెపిఎల్లు లో కొత్తగా ప్రవేశపెట్టిన జూనియర్ కబడ్డీ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సోమవారం లాంచనంగా మొదలైన కబడ్డీ ఆటలో పాయింట్లు పట్టికలో ముందంజలో నిలిచి, ఫైనల్స్ కు చేరిన పల్టాన్స్ మహేష్, టైటాన్స్ నరహరి టీంల మధ్య మంగళవారం రాత్రి ఫైనల్స్ రసవత్తంగా కొనసాగింది. గ్రామస్తులంతా ఎంతో ఆసక్తిగా వీక్షించిన జూనియర్ కబడ్డీ ఆట ప్రేక్షకుల కేరింతల నడుమ అద్భుతంగా కొనసాగింది. తమ ఉత్తమ ప్రదర్శనతో పల్టాన్స్ మహేష్ టీం కెపిఎల్ సీజన్-3 లో జూనియర్ కబడ్డీ విజేతలుగా నిలువగా.. టైటాన్స్ నరహరి టీం రన్నర్స్ గా నిలిచారు. జూనియర్ కబడ్డీ ఫైనల్స్ ముగిసిన తర్వాత జూనియర్స్ కు సీనియర్స్ కు మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. అయితే ఇక్కడ కూడా జూనియర్స్ దే పై చేయి కావడం కొస మెరుపు. తమ ఆట తీరుతో అందరినీ ఆకట్టుకున్న జూనియర్ కబడ్డీ క్రీడాకారులకు గ్రామస్తులు నుండి శు భాకాంక్షలు వెల్లువెత్తాయి. టౌర్నమెంట్ స్పాన్సర్ ప్రవీణ్ ముదిరాజ్ జూనియర్ కబడ్డీ విన్నర్స్ మహేష్ టీం, రన్నర్స్ నరహరి టీం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

**క్రికెట్ లో విన్నర్స్ గా శ్రీకాంత్ టీం, రన్నరర్ గా బాలకృష్ణ అండ్ టీం**

కేపీఎల్ సీజన్-3 లో భాగంగా బుధవారం సెమీ ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్ లు జరిగాయి. సెమీఫైనల్స్ లో విజయం సాధించి ఫైనల్ కు చేరిన టైటాన్స్ శ్రీకాంత్ టీం, వారియర్స్ బాలకృష్ణ టీం ల మధ్య ఫైనల్ మ్యాచ్ నువ్వా నేనా అన్నట్టు కొనసాగింది. టాసు గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న టైటాన్స్ టీం పొదుపుగా పరుగులు ఇస్తూ, తమ ఫీలింగ్ నైపుణ్యంతో వారియర్స్ టీం ను భారీ స్కోర్ చేయకుండా కట్టడి చేసింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టైటాన్స్ టీం లక్ష్య చేదనలో తడబడకుండా స్కోర్ బోర్డు కు పరుగులు జోడిస్తూ రెండు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేదించడంతో కేపీఎల్ సీజన్-3 క్రికెట్ టోర్నీలో టైటాన్స్ శ్రీకాంత్ టీం విజేతలుగా నిలిచారు. ఒంటరి పోరాటం చేసిన వారియర్స్ టీం కెప్టెన్ బాలకృష్ణ రన్నర్ గా నిలిచారు. కాగా గురువారం కేపీఎల్ సీజన్-3 లో భాగంగా వాలీబాల్ మ్యాచ్ లు జరుగుతాయి సాయంత్రం బహుమతుల ప్రధానం ఉంటుంది.

# బీఆర్ఎస్ ఎన్నికల డ్రామా..

**,, 10 సంవత్సరాల పాలన చేసి తమ తప్పులను ఇతరులపై రుద్దడం,,,,,**

**టెండర్లు లేకుండానే పనులు చేసి ప్రజాధనం దోపిడి,,,**

**,, మున్సిపల్ కమిషనర్ దోషి అయితే ఆధారాలు చూపండి,,,**

**,,, అనవసర అపవాదులు వేసి ఎన్నికల్లో ప్రచారం కోసమే,,,,,**

**, పదేళ్ల పాలనలో లేని అవినీతి ఆరు నెలల్లో ఎలా వస్తుంది,,,,**

**ప్రతి పని కూడా నిబంధనలతోనే ప్రతి వస్తువు ఏజెన్సీ తోని,,,**

**ఎన్నికల్లో మున్సిపల్ ఫండెంట్ సీట్లు కాంగ్రెస్ క్లీన్ షిప్ చేస్తుంది,,,,**



రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 14,,,,, త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాబలం రాదని తెలిసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం కోసం ఎన్నికల గ్రామ మొదలు పెట్టారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రామాయంపేట మున్సిపల్ నో పాలిస్తూ గతంలో చేసిన అవినీతి అక్రమాలు ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో జరిగాయని రెండు కోట్ల పైగా మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ నాయకుల అక్రమాలు చేశారని ఆరోపించడం గురిగింజ గింజ తన రంగును తాను చూసుకోకపోవడమే అన్నారు మున్సిపల్ చైర్మన్ గారి వర్గం తొలగిపోయిన తర్వాత జాయింట్ కలెక్టర్ మరియు అధికారుల సమక్షంలోనే ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారన్నారు ఇప్పటివరకు కూడా ఎటువంటి అవినీతికి తావు లేకుండా కాంగ్రెస్ నాయకులు కూడా కృషి చేస్తున్న అన్నారు టిఆర్ఎస్ నాయకులు ఎలక్షన్లో ప్రజా బలం లేదని అందుకే కాంగ్రెస్ నాయకులపై అధికారులపై అవినీతి డ్రామాలు ఆడుతున్నారని ప్రజలకు కూడా తెలుసు అన్నారు తానుదొంగయి ఇతరులను దొంగ అని అర్చినట్లుందని వారు అన్నారు కాంగ్రెస్ నాయకులను కానీ ఎమ్మెల్యేను కానీ అనవసర ప్రచారాలు చేస్తే ఊరుకుండే లేదని హెచ్చరించారు రామాయంపేట మున్సిపాలిటీలో 12 స్థానాల్లో కాంగ్రెస్ క్లీన్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు మాజీ కౌన్సిలర్ గ జవాద నాగరాజు సరాపు యాదగిరి పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి అల్లాడి వెంకటేష్ రమేష్ రెడ్డి విప్లవ కుమార్ దాకి స్వామి చిలుక గంగాధర్ సుందర్ సింగ్ నాగేశ్వర్ రెడ్డి దేవుని రాజు తదితరులు పాల్గొన్నారు